# అండగా నిలుస్తా..కన్నీళ్లు తుడుస్తా

- సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఐటీ మిహాయింపునకు చేస్తా
- ప్రైవేటీకరణ పాపం ఆ రెండు పార్టీలదే
- వాళ్లను నమ్మితే అధోగతే
- స్వరాష్ట్రంలోనే సింగరేణి కార్మికులకు న్యాయం
- వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించింది బీఆర్‌ఎస్సే
- కారుకు ఓటేస్తే ఉజ్వల భవిష్యత్
- రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- ఆర్జీ-2, పాలకుర్తిలో ముమ్మరం ప్రచారం


బసంత్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

యైటింక్లయిన్‌కాలనీ/పాలకుర్తి అక్టోబర్ 30: కార్మికుడి బిడ్డగా.. మీ కష్ట నష్టాలు తెలిసిన వ్యక్తిగా సింగరేణి కార్మికులకు ఉండగా ఉంటానని, కష్టాల్లో కన్నీళ్లను తుడుస్తానని రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ భరోసాఇచ్చారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఐటీ మినహాయింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం ఆర్జీ-2లోని ఓసీపీ-3 కృషి భవన్‌లో టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగులో అధ్యక్షుడు బీ. వెంకట్రావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు వివిధ కార్మిక సంఘాల నుంచి టీబీజీకెఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పాలకుర్తిలోని బసంత్‌నగర్‌లో నిర్వహించిన ప్రచార సభకు హాజరయ్యారు. ఆయాచోట్ల ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. పరాయి పాలనలో గోస పడ్డ సింగరేణి బిడ్డలకు సీఎం కేసీఆర్ న్యాయం చేశారని చెప్పారు. అసెంబ్లీలో ఐటీ మిహాయించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తుచేశారు. కానీ బీజేపీ సర్కారు పట్టించుకోలేదని మండిపడ్డారు. వారసత్వ ఉద్యోగాలను పోగొట్టిన పాపం కాంగ్రెస్‌దేనని నిప్పులు చెరిగారు. స్వయం పాలనలో తెలంగాణ ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించి వెలుగులు నింపిందని కొనియాడారు. పనిచేసిందేవరో, వంచించిదెవరో కార్మికులు, ఈ ప్రాంత ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కలిసికట్టుగా కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, మాదాసు రాంమూర్తి, కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మేడి సదానందం, కొంగర రవీందర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగమణి, పాలకుర్తి వైస్‌ఎంపీపీ ఎర్రంస్వామి, సర్పంచ్ కట్టేకోల వేణుగోపాల్ రావు, కోఆప్షన్ సర్వర్, ఏఎంసీ చైర్మన్ అల్లం రాజయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, నాయకులు తంగెడ అనిల్‌రావు, ముల్కకొమురయ్య, దేవీ లక్ష్మీనర్సయ్య, గుళ్ల శ్యాం, గంధం ఆంజనేయులు, తోడేటి రవికుమార్, ముత్యం సంతోష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, కాదాసు సంపత్, జట్‌పట్ రాజ్‌కుమార్, గద్వాల నరేశ్, ముత్యం లక్ష్మణ్, సమ్మయ్య, మేకలకుమార్, అసిఫ్, సూజాతా సత్తయ్య పాల్గొన్నారు.


సమావేశంలో కారుగుర్తుకే ఓటువేస్తామని నినాదాలు చేస్తున్న మహిళలు

# ప్రచార హోరు..చేరికల జోరు

- పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి దూకుడు
- ఇంటింటా ముమ్మర ప్రచారం
- పెద్దసంఖ్యలో పార్టీలోకి వలసలు
- తాజాగా కాంగ్రెస్ నేతల చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులకు పార్టీ కండువా కప్పతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 30: పెద్దపల్లి నియోజకవర్గంలో కారు జెట్‌స్పీడ్‌లో దూసుకెళ్తున్నది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు పార్టీలో చేరికలపై ప్రత్యేక దృష్టిసారించారు. దీంతో గులాబీ పార్టీలో జోష్ కనిపిస్తుండగా, కాంగ్రెస్ రోజురోజుకూ ఖాళీ అవుతున్నది. తాజాగా పెద్దపల్లి బల్దియాలోని బంధంపల్లికు చెందిన కాంగ్రెస్ నేతలు మూకుమ్మడిగా బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తన క్యాంపు వీరికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కాంగ్రెస్ ముఖ్య నేతలు దామోదర సదయ్య, కలవేణ తిరుపతి, పోలకాని సాయి, శ్రీనివాస్, ఇటెకల రాజేశం, భూమయ్య, సందీఫ్, వినోద్, సంపత్, మహేశ్, లచ్చయ్య, శ్రావన్, శంకర్, సురేశ్ బీఆర్‌ఎస్‌లోకి చేరారు. ఇక్కడ ఒకటో వార్డు కౌన్సిలర్ ఈరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదాసు రవీందర్, ప్రసాద్‌రావు, దామోదర శ్రీనివాస్, కలవేణ రాజమౌళి, ఎలగందుల రాజుకుమార్, రాకేశ్, వేణు, నర్సింగరావు, నాగరాజు తదితరులున్నారు.

# దుబ్బపల్లిలో పుట్ట శైలజ మాటామంతి


మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో మాట మంతి కార్యక్రమంలో భాగంగా మహిళలతో మాట్లాడుతున్న పుట్ట శైలజ

మంథని రూరల్, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ సోమవారం రాత్రి దుబ్బపల్లిని సందర్శించారు. ఇక్కడి ప్రజలతో మాటామంతి నిర్వహించారు. సర్కారు చేపట్టిన పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి మంథని ఎమ్మెల్యేగా పుట్టమధూకర్‌ను గెలిపించాలని కోరారు. శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్ ఎర్రవెల్లి నరేష్‌రావు, నాయకులు అవునూరి శంకరమ్మ, లింగయ్య, శ్రీనివాస్‌రావు, భానుచందర్, అనీల్, వెల్పుల గట్టయ్యలు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో సాయుధ బలగాల కవాతు

- పాల్గొన్న పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర సాయుధ బలగాలు పెద్దపల్లిలో సోమవారం రాత్రి కవాతు నిర్వహించా యి. పెద్ద మసీదును నుంచి ప్రారంభమైన కవా తు పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగింది. స్థానికులు సాయుధ బలగాలకు సాదర స్వాగతం పలికారు. కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొని కవాతులో జవాన్లతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొనే లక్ష్యంతో సాయుధ సిబ్బంది ఆయుధాలతో కవాతు చేశారని చెప్పారు. వీరికి పట్టణంలో సకల సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ డాక్టర్ చేతన, రిట్నునింగ్ అధికారి మధుమోహన్, ఏసీ పీ ఎడ్ల మహేశ్, సీఐలు బర్ల అనిల్‌కుమార్, జగదీశ్, సత్యానారాయణ, ఎస్‌ఐలు మహేందర్, శ్రీనివాస్, వెంకటేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో కేంద్రసాయుధ పోలీసు బలగాల కవాతులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

# అర్హులందరూ ఓటేయాలి

పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్



ఓటర్ ప్రతిజ్ఞ చేస్తున్న పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్, సీపీ రెమో రాజేశ్వరి, అదనపు కలెక్టర్ అరుణ

పెద్దపల్లి, అక్టోబర్ 30: అర్హులందరూ తప్పనిసరిగా ఓటేయాలని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో రామగుండం సీపీ రెమో రాజేశ్వరి, అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి ఓటరు చైతన్య రథాలను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లను చైతన్యపరిచేందుకు చైతన్య రథాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కళాకారులు ఆటాపాటలతో ప్రజలకు అవగాహన కల్పించన్నారని పేర్కొన్నారు. ఇక్కడ పెద్దపల్లి జోన్ డీసీపీ ఎం చేతన, రిటర్నింగ్ అధికారులు వీ హనుమానాయక్, మధు మోహన్, ఏ సీపీలు మహేశ్, శ్రీనావాస్‌రావు, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


నేతకాని కులస్థులతో బీఆర్‌ఎస్ నాయకులు

# బీఆర్‌ఎస్‌కు జైకొట్టిన నేతకానీలు

- ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటికి మద్దతుగా తీర్మానం

గోదావరిఖని, అక్టోబర్ 30: రామగుండం 9వ డివిజన్ జనగామ గ్రామంలోని నేతకాని కులస్తులు బీఆర్‌ఎస్‌కు జైకొట్టారు. తమ అభ్యున్నతికి కృషి చేస్తున్న సర్కారుకు కృతజ్ఞతగా రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం వారంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం కారు గుర్తుకు ఓటేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కుల సంఘం నాయకులు ఆర్కె , కత్తెరసాల, రాంటెంకి హనుమంతు, పోచమ్మ, దేవమ్మ, మల్లయ్య, జ్యోతి, కవిత, రాధ, రాంచందర్, లలిత, లక్ష్మి, దుర్గమ్మ, రాజమ్మ, వాసు, సుజాతతో పాటు కార్పొరేటర్ జనగామ కవిత సరోజని, బీఆర్‌ఎస్ నాయకులు అచ్చ వేణు, చిప్ప రాజేశం, జనగామ నర్సయ్య, బొడ్డు చంద్రయ్య, తోకల రమేశ్, శంకర్, వెంకటేశ్ శ్రీనివాస్ ఉన్నారు.